ఎం1/122(01)2026-GNT-2 ,dt . 04.07.2026.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## టెండరు ప్రకటన

NTR బస్ స్టేషన్ , గుంటూరు మరియు నూతనముగా నిర్మించిన విజయవాడ బస్ స్టాండు మరియు NTR బస్ స్టేషన్ , గుంటూరు లో ఈ క్రింది పనులు కాంట్రాక్టు పద్ధతి పై నిర్వహించుటకు రిజిష్టర్ కాబడిన సామాజిక సేవా సంస్థలు , ప్రభుత్వేతర సంస్థలు , లాభాపేక్ష లేని సేవా సంస్థలు, సఫాయి , కర్మదారి సంఘాలు, ప్రైవేట్ మెయిన్ టెనెన్స్ కాంట్రాక్టర్లు మరియు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. కాంట్రాక్ట్ కాలపరిమితి 3 సంవత్సరములు. కాంట్రాక్టర్ పనితనం సంతృప్తికరం గా ఉన్నచో కాంట్రాక్టు కాలపరిమితి మరి ఒక సంవత్సరము పొడిగించబడును .

NTR బస్ స్టేషన్ , గుంటూరు మరియు నూతనముగా నిర్మించిన విజయవాడ బస్ స్టాండు ( NTR బస్ స్టేషన్ , గుంటూరు) లో బస్ స్టేషన్ యార్డు , ప్లాట్ ఫార్మ్స్ , కార్గో పరిసరములు (లోడింగ్ &అన్ లోడింగ్) , DPTO కార్యాలయము , AO కార్యాలయము , డిస్పెన్సరి , డిపో మేనేజరు కార్యాలయములు (1&2 డిపో),ఎర్నింగ్స్ సెక్షన్లు (1&2 డిపో) , అసిస్టెంట్ మేనేజరు(T) కార్యాలయములు (1&2 డిపో), స్టాఫ్ రెస్ట్ రూములు (1&2 డిపో), ఔట్ డిపో స్టాఫ్ రెస్ట్ రూములు , గెస్ట్ హౌస్ , తిక్కన కాన్ఫరెన్స్ హాల్ , లా ఆఫీస్ , సెక్యూరిటీ ఆఫీస్ , APSRTC అన్ని కార్యాలయములు ఊడ్చుట , తడి గుడ్డతో రోజుకు 2 సార్లు తుడుచుట , బూజులు దులుపుట, డ్రైనేజ్ లు శుభ్రపరచుట మొదలగు పనులు 3 షిఫ్టులలో అవసరమైన మేరకు పని వారిని నియమించవలెను . APSRTC అన్ని కార్యాలయములకు తాగు నీరు ఏర్పాటు చేయవలెను. ( కార్పొరేషన్ కాంట్రాక్టరుకు చెల్లించు పద్ధతిలో)

1. నియమించవలసిన పనివారి సంఖ్య-70 మంది అన్ స్కిల్డ్ వర్కర్స్(ఆఫ్ రిలీవర్స్ 10 మంది తో కలిపి) ప్రతి రోజు 3 షిఫ్ట్ లలో 60 మందిని నీయమించవలెను,వారిలో కనీసం అయిదుగురు మగవారిని నియమించవలెను.
2. స్వీపింగ్ మరియు క్లీనింగ్ సంబంధించిన సామాగ్రి మొత్తమును కాంట్రాక్టుదారుడే భరించవలెను .
3. కాంట్రాక్టు విలువ = రూ. 10,99,350/- నెలకు( ప్రస్తుతం ఉన్న మినిమమ్ వేజస్ ప్రకారం 7% ప్రాఫిట్ మార్జిన్ తో కలిపి).
4. EMD అమౌంట్ = రూ. 9,89,415/-
5. 18 సంవత్సరములలోపు 60 సంవత్సరములకు పైబడిన వారిని పనిలో నియమించరాదు.

Scanned with OKEN Scanner

కాంట్రాక్టు పని విలువ నిర్ధారించిన మొత్తము రూ.10,99,350/- లకు తక్కువ అమౌంట్ ను కోట్ చేయరాదు . పేర్కొనబడిన కాంట్రాక్టు పని విలువలో కనీస వేతనముతో పాటు PF, EDLIF, ESI, అడ్మినిస్ట్రేషన్ ఛార్జీలు, ఇన్ స్పెక్షన్ ఛార్జీలు మరియు 7% ప్రాఫిట్ మార్జిన్ తో కలిపి ఇవ్వబడినవి. అన్ని రకముల అర్హతలు ఒకే రకంగా ఉన్నచో లాటరీ తీయబడును .

ఈ టెండరు ప్రక్రియకు సంబంధించిన నియమనిబంధనలు అప్లికేషన్ ఫారముతోపాటు ఇవ్వబడును .

టెండరు దరఖాస్తు ఫారములు డిపో మేనేజరు , గుంటూరు-2 డిపోలో 08.07.2026 వ తేదీనుండి 20.07.2026 తేదివరకు అన్ని పనిదినములలో అమ్మబడును . టెండరు దరఖాస్తు ఫారము ఒక్కింటికి రూ . 1770/-లు చెల్లించి పొందవచ్చును .

ధరావత్తు సొమ్ము **Public Transport Department Govt.AP, Guntur** వారి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ను పూర్తి చేసిన టెండర్ ఫారం కు జత పరచవలెను. ధరావత్తు సొమ్ము (ఇ.యం.డి.) లేకుండా వేసిన టెండరు అంగీకరించబడవు.

DPTO / GNT

సీలు వేసిన టెండరు ఫారములను డిపో మేనేజరు వారి కార్యాలయము , గుంటూరు-2 డిపోలో ఏర్పాటు చేసిన బాక్సు లో. 21.07.2026 వ తేదీన మధ్యాహ్నము 2 గంటలలోపు వేయవలెను . ఆదేరోజు మధ్యాహ్నము 3 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును .ఏ కారణము తెలుపకనే ఎప్పుడైనా టెండర్లు రద్దు చేయుటకు లేదా తిరస్కరించుటకు మేనేజ్ మెంటు వారికి అధికారము కలదు .

జిల్లా ప్రజా రవాణా అధికారి,

గుంటూరు రీజియన్,గుంటూరు.

Scanned with OKEN Scanner